నన్ను గెలిపిస్తే ఆలేరు నియోజకవర్గం రూపురేఖలే మార్చేస్తా

కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వాన్ని మట్టి కల్పించేందుకు ప్రతి ఒక్క యువకుడు, ప్రతి ఒక్క ఓటరు ముందుకు వచ్చి జరగనున్న ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం జోరుగా జన జాతర మధ్య కొనసాగింది. బీర్ల ఐలయ్య ఏండ్ల బండి పై గ్రామంలో పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొని కోలాటాలతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. దింతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ లను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామం నుండి బిఆరెస్ పార్టీ కి చెందిన వారు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరారు. ఈ సందర్భంగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రెండుసార్లు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఆలేరు నియోజకవర్గం నకు ఏం అభివృద్ధి చేసిందో ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ధనార్ధననే ఆమె సంపాదనంగా పెట్టుకుని రెండు పర్యాయాలు కోట్ల రూపాయలు సంపాదించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయకుండా అధోగతి పాలు చేసిందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పొగడ్తలే తప్ప నిరుపేద బిడ్డలకు ఎలాంటి సహాయం అందలేదని, కనీసం వారికి రాజీవ్ స్వగృహ ఇల్లు కూడా అందించలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రానున్నది ఇందిరమ్మ రాజ్యం అధికారం చేపట్టనుంది కాంగ్రెస్ పార్టీ ప్రజలారా కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఎంతో అభివృద్ధి జరుగుతుందని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నేను ఆలేరు నియోజకవర్గ రూపురేఖలు మారుస్తారని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వివరించారు. ఏది ఏమైనా సరే చేయి గుర్తుకు ఓటు వేసి ఈ నిరుపేద బిడ్డని గెలిపిస్తారని ప్రజలను ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులను వెంటనే పూర్తి చేసుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంతు కే.జెండగే

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులను వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే సెక్టార్ ఆఫీసర్లను ఆదేశించారు. సోమవారం నాడు ఆయన 94- భువనగిరి, 97- ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన 64 మంది సెక్టార్ అధికారులకు విధులు, బాధ్యతలపై జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని సెక్టార్ల వారిగా పోలింగ్ స్టేషన్లలో త్రాగునీరు, ర్యాంపులు, విద్యుత్ సౌకర్యం, వెబ్ కాస్టింగ్ కోసం అవసరమైన త్రీ పిన్ సాకెట్ల ఏర్పాటు, ఫాన్స్, టాయ్లెట్స్, ఫర్నీచర్, టెంట్ ల ఏర్పాట్లపై విపులంగా సమీక్షించారు. ఇంకా మిగిలిపోయిన పనులను త్వరిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రూట్లపై అవగాహన ఉండాలని, పోలింగ్ స్టేషన్లలో నెంబరు, నియోజక వర్గం నెంబరు సూచిస్తూ పెయింటింగ్ పనులు చేయడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే వెంటనే పెయింటింగ్ పూర్తి చేయించాలని ఆదేశించారు. 80 సంవత్సరములు నిండిన వారికి, దివ్యాంగులకు 12%ణ% ఫారముల పంపిణీ చేయడం జరుగుతున్నందున ఇంకా అందని వారు ఉంటే గుర్తించి ఉంటే వెంటనే పంపిణీ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ రోజు జరిగే పోలింగ్ విధానంపై, ఇవిఎం యంత్రాలపై, సీలింగ్ చేసే విధానంపై, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఇచ్చే ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ విధానంపై, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సందర్శించినప్పుడు చేపట్టిన ఏర్పాట్లపై వారిపై వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

బహుజన బిడ్డ మీ ముందుకు వస్తుంది.. ఒక్కసారి ఆశీర్వదించండి

రెడ్డి వెలుమల ఎమ్మెల్యే అభ్యర్థులందరికీ మా బీసీ బిడ్డకు ఓటేసి గెలిపించండి

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 6, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం డిఎస్పి పార్టీ అభ్యర్థి వేముల వెంకట ప్రసన్న సమ్మక్క సారలమ్మ కూతురు అని ధర్మసమా పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహారాజు అన్నారు, దుబ్బాకలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడున్నర కోట్ల జనాభా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏమి చేయలేకపోతున్నారని 50 లక్షల జనాభా ఉన్న రెడ్డి వారులే రాష్ట్రాన్ని ఏలుతున్నారని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ మద్యానికి అంబసీడర్ గా తయారు చేశారని గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ మా ముళ్ళ మత్తులో దుముకుతూ రాష్ట్రాన్ని అంద%శీ% పాతాళానికి తొక్కుతున్నరని దుయ్యబట్టారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీవో వర్గాలు ప్రజలు ఏకమై రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని సూచించారు భారతదేశానికి స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ రెడ్డి రావుల చేతిలో అధికారం ఉందన్నారు దుబ్బాక నియోజకవర్గం లో 90 శాతం బహుజనులు ఉన్న ఇప్పటివరకు బీసీలు ఎస్సీలు ఎస్సీలు గానీ ఎమ్మెల్యేగా గెలుపొందిన దాఖలాలు లేవని అన్నారు దుబ్బాకలో పోటీ చేస్తున్న బి.ఆర్.ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లను వెనక్కి తీసుకొని డి.ఎస్.పి పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

కేసీఆర్ తోనే రాష్ట్రం అభివృద్ధి

- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే...

కామారెడ్డి / జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 6 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రం లోని జుక్కల్ నియోజకవర్గ ప్రజలు మరో 5 సంవత్సరాల పాటు మీకు సేవ చేసే అద్భ ష్టాన్ని, అవకాశాన్ని తనకు ఇవ్వాలని జుక్కల్ బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి హన్మంత్ షిండే పిట్లం మండల ప్రజలను కోరారు. ఆయన సోమవారం నాడు పిట్లం మండలంలోని బోలక్ పల్లి, మాదేల్ చెరువు, బండపల్లి, కోమటి చెరువు తండా, గౌరారం తండా, గౌరారం, రాంపూర్, కుర్తీ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రజలు హన్మంత్ షిండేకు మంగళహారతులు, పుష్పగుచ్ఛాలతో బ్రహ్మరథం పట్టారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి రాష్ట్రవ్యాప్తంగా కనిపిస్తుంద న్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత విజయ్, డీసీసీబీ డైరెక్టర్ సాయి రెడ్డి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, సొసైటీ చైర్మన్లు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దేవేందర్రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నారం వెంకట్ రాంరెడ్డి, మాజీ ఎంపీపీ రజనీకాంత్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

సుభాష్ రెడ్డిని కలిసిన పెద్ద మల్లారెడ్డి, అంబర్పేట్ గ్రామస్తులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 5 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల్ పెద్దమల్లారెడ్డి గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం, దోమకొండ మండలం అంబర్పేట గ్రామ రెడ్డి సంగం నాయకులు బిబిపేట మండలంలోని జనగామ గ్రామంలో తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఇరు సంఘాల సభ్యులు, బిబిపేట మండల వైస్ ఎంపీపీ కప్పేర రవీందర్ రెడ్డి, యువకులు పాల్గొన్నారు.

భారీ ఎత్తున ఆల్ఫాజోలం పట్టివేత

- ఎన్నికల నిబంధనలు లోబడి పని చేస్తున్నాం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 6 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణంలో సోమవారం ఉదయం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కలిసి 6.5 కిలోల ఆల్ఫోజోలంను పట్టుకున్నట్లు డిప్యూటీ కమిషనర్ దశరథం తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలానికి చెందిన అంబరి రమేష్ గౌడ్ అనే వ్యక్తి ఆరున్నర కిలోల ఆల్ఫా జోలంను తీసుకొని కొత్త బస్టాండ్ లో నిర్మల్ ఏరియా కు చెందిన వ్యక్తి కోసం ఎదురుచూస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో అంబర్ రమేష్ గౌడ్ అనే వ్యక్తి రెడ్డీస్ ల్యాబ్లో సూపర్వైజర్ గా పని చేసేవాడని దాని అనుభవంతో ఆల్ఫా జోలంను తయారుచేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా అందులో భాగంగా సోమవారం నిర్మల్ నుండి లింగేశ్ రప్పించుకొని ఆ ఏరియాకు తరలించేందుకు సిద్ధమవుతుండగా ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారన్నారు. దీని విలువ సుమారు 65 లక్షల వరకు ఉంటుందని వీటితోపాటు రెండు బైకులను సీట్ చేయడం జరిగిందని రెండు బైకుల విలువ 50 వేల వరకు ఉంటుందన్నారు. ఆల్ఫా జోలంను పట్టుకున్న ఎక్సైజ్ సిబ్బందీని అభినందించారు. ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు పనిచేస్తున్నామని గ్రామాలలో ఎక్కడ కూడా బెల్ట్ షాపులు నడవకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో విశాఖపట్నం ట్రైన్ లో రవాణా అవుతున్న పట్టిక, గంజాయి తదితర వస్తువులను పట్టుకున్నామని వాటి విలువ మూడు కోట్ల మూడు లక్షల వరకు ఉంటుందన్నారు. గతంలో కేసులు ఉన్న వారిని బైండోవర్ చేస్తున్నామని అలాగని ప్రతి ఒక్కరిని బైండోవర్ చేయడం లేదని వారి వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనీ, అనుకున్న అప్పుడే బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ఓటింగ్ కు 48 గంటల ముందు నుండి వైన్సులు బందు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కిషన్, కామారెడ్డి ఎక్సైజ్ సీఐ విజయకుమార్, స్వప్న జగన్ నాగిరెడ్డి శివ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ నగర్లో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ముస్తాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్, మరియు సుభాష్ నగర్ లో ఇంటింటి కడపత్రాలు చూయిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఎగదండి నరసింహారెడ్డి కోడె శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మఖ్తల్‌కు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాక

మఖ్తల్ నవంబర్ 06 వాయిస్ టుడే ప్రతినిధి : మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎల్లమ్మ కుంట రోడ్ లో మంగళవారం సాయంత్రం 3 గంటలకు జరిగే బహిరంగ సభకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని, నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి లక్షలాది సంఖ్యలో ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి పిలుపు ఇచ్చారు.శ రేవంత్ సభను జయప్రదం చేసి, మఖ్తల్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నేతలు బాలక్రిష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, లక్ష్మారెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి సిద్ధార్థ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఫోన్లో కోళ్లవెంకటేష్ , ఏ రవి, నీలప్ప,పాల్గొన్నారు.

బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి చేపూరి స్వామి గౌడ్

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 6, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి చేపూరి స్వామి గౌడ్ సోమవారం రోజున దుబ్బాక మండలం ఎన్నికల పరిశీలకులు ఏళ్లు రవీందర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ లో కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు గత ఐదు సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో చిన్న నాయకుడిగా పనిచేసే గుర్తింపు అనేది లేకుండా చిన్నచూపు చూస్తున్నారని అవమానాన్ని భరించక కెసిఆర్ పథకాలను ఆకర్షితుడై కొత్త ప్రభాకర్ రెడ్డికి అండగా ఉండాలని బి.ఆర్.ఎస్ లో చేరడం జరిగింది ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భార్య మెజార్టీతో గెలిపించి ముందడుగు వేయాలని తెలియజేశారు కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ గౌడ్ జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి, ఎంపీపీ పుష్పలత కిషన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండావెల్లి ఎల్లారెడ్డి కరకే భాస్కర్ తౌడ శ్రీనివాస్ కొంగర రాజయ్య ఎంపిటిసి రామ్ రెడ్డి అధ్యక్షులు బాణాల శ్రీనివాస్ ఆకారం ఎంపిటిసి లక్ష్మి నారాగౌడ్, మహిపాల్ రెడ్డి కోమటిరెడ్డి సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ చేపూరి పరుశురాం గౌడ్ గ్రామ అధ్యక్షులు చింటూ మైసయ్య చేపూరి కిషన్ గౌడ్ మాడుగుల పరశురాములు శ్రీనివాస్ రెడ్డి కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి అబ్బుల రాజలింగం గౌడ్ మూర్తి కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ లో బి సి వై పార్టీ గెలుపు ఖాయం...

బి సి వై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్

మేడ్చల్ నవంబర్ 6 (వాయిస్ టుడే) మేడ్చల్ లో బి సి వై పార్టీ పేరు వింటేనే ప్రత్యర్థులకు ఓటమి భయం కలుగుతుంది...ఓరుగంటి వెంకటేశ్వర్లు మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బి సి వై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ గారి చేతుల మీదుగా మేడ్చల్ నియోజకవర్గం బి సి వై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓరుగంటి వెంకటేశ్వర్లు బీ ఫామ్ తీసుకున్నారు.ఈ సందర్భంగా బి సి వై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ...మేడ్చల్ నియోజకవర్గంలో బీసివై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ గెలుపు ఖాయమన్నారు.మేడ్చల్ నియోజకవర్గాన్ని ఐటీ హబ్ గా తీర్చిదిద్దాలని నిరంతరం పోరాటం చేస్తున్న ఓరుగంటి వెంకటేశ్వర్లు కు ఐటీ ఉద్యోగ్యులు,నీరుదోగ్యులు,రైతాంగం,బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ,మేడ్చల్ నియోజకవర్గం ప్రజలందరూ చెరకు రైతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.మేడ్చల్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి జరగాలంటే విద్యావంతుడు,యువ నాయకుడు, ఉత్సాహవంతుడైన ఓరుగంటి వెంకటేశ్వర్లు సాధ్యమన్నారు.ఓరుగంటి వెంకటేశ్వర్లు తోనే మేడ్చల్ నియోజకవర్గంలో నూతన ఒరవడి వస్తుందన్నారు.అనంతరం బి సి వై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓరుగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...మేడ్చల్ నియోజకవర్గం లో బీసివై పార్టీ పేరు వింటేనే ప్రత్యర్థులకు ఓటమి భయం కలుగుతుందన్నారు.మేడ్చల్ నియోజకవర్గం ఓటర్లు బీసీవై పార్టీకి పట్టం కడుతున్నారన్నారు.మేడ్చల్ నియోజకవర్గంలో బి సి వై పార్టీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.